## వాడుకలోకి పూర్వ కాలపు మంచి నీటి బావి



**చేజర్ల జనవరి 20 ప్రభాతవార్త :** చేజర్ల మండలం, వావిలేరు గ్రామం అంబేద్కర్‌నగర్‌లో ఉన్న పూర్వకలపు మంచినీటి బావిని అంబేద్కర్ నగర ప్రజల అభ్యర్ధన మేరకు వాడుకలోకి సోమవారం తెచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా వావిలేరు గ్రామ సర్పంచ్ గోనుగుంట రాంబాబు ఆధ్వర్యంలో మంచినీటి బావికి చుట్టుపక్కల ఉన్న కంప చెట్లను తొలగించి అలాగే రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంప చెట్లను తొలగించారు. మంచినీటి బావిలో బ్లీచింగ్ పౌడరని కలపడం జరిగింది. ఈవిషయంపై అంబేద్కర్ నగరప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రామయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు అన్నదానం, నూతనవస్త్రాలు వితరణ



**కావలిరూరల్, జనవరి20 ప్రభాతవార్త :** కావలి పట్టణం వెంగళరావునగర్ నివాసులు బి.కృష్ణయ్య, ప్రభావతి దంపతులు మనుమడు ఎన్ఆర్ఐ బి.మనోహర్ కుమారుడు బి.హర్షిత్‌సాయి పుట్టినరోజు సందర్భంగా సోమవారం సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న 34 మంది పేద విద్యార్థులకు నూతనవస్త్రాలు అందచేసి అనంతరం వారికి అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి రోటరీక్లబ్ మాజీప్రెసిడెంట్ దినేష్ మాట్లాడారు. సంయుక్త సేవాసంస్థద్వారా చదువుకుంటున్న పేదవిద్యార్థులకు అన్నదానంచేసి నూతనవస్త్రాలు అందచేసిన దాతలు బి.కృష్ణయ్య, ప్రభావతి దంపతులకు ధన్యవాదాలు తెలియచేశారు. పుట్టినరోజు జరుపుకుంటున్న హర్షిత్‌సాయికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంయుక్తసేవాసంస్థ గౌరవసభ్యులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బుర్లా రఘుకుమార్‌రెడ్డి, విశ్రాంత అధ్యాపకులు ఎంవి ప్రసాదరావు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి



**వింజమూరు, జనవరి20,ప్రభాతవార్త:** యువత క్రీడలపై మక్కువ పెంచుకొని రాణించాలని పోలు హరికృష్ణారెడ్డి పేర్కొన్నారు. సంక్రాంతి సందర్భంగా మండలంలోని కాటేపల్లి పంచాయతీలోని మాధవనగర్‌లో నిర్వహించిన క్రికెట్ పోటీలు ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హరికృష్ణారెడ్డి మాట్లాడుతూ టోర్నమెంట్ నిర్వాహకులు జిలాని, మదన్, రాజు , ప్రవీణ్ లు ప్రతి ఏడాది సంక్రాంతి సందర్భంగా యువతకు క్రికెట్ పోటీలుఏర్పాటు చేసి నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈపోటీల్లో 30జట్లు తలపడగా ప్రథమ బహుమతి కాటేపల్లి సీనియర్ జట్టు విజేతగా నిలవగా విజేతలకు పోలు హరికృష్ణారెడ్డి 25వేల రూపాయలను బహుమతిగా అందజేశారు. రన్నర్స్‌కు భోగిరెడ్డి చంద్రారెడ్డి , లెక్కల వంశీ , గువ్వల కృష్ణలు 15వేల రూపాయలను బహుమతిగా అందజేశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సిరీస్‌గా 5వేల రూపాయలను పుట్లూరి బయన్న , మరో 8వేల రూపాయలను బండి కృష్ణారెడ్డి, సంగాని సుధాకర్‌రెడ్డి, ఒంకారం భరత్ రాజు , లెక్కల రవీంద్ర, కృష్ణారెడ్డిలు అందించారు. ఈసందర్భంగా నిర్వాహకులు క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న దాతలను అభినందించారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఎంఎంసిఎల్ రన్నర్‌గా షబ్బీర్ డార్లింగ్-11టీమ్.



**వింజమూరు,జనవరి20,ప్రభాతవార్త:** వింజమూరు గంగమిట్ట ప్రాంతంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ఎంఎంసిఎల్ క్రికెట్ టోర్నమెంట్‌లో రన్నర్‌గా షబ్బీర్‌డార్లింగ్-11 టీమ్ నిలిచారు. విజేతలైన క్రీడాకారులకు మండల వైసిపి కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి తన సొంత నిధులు 17,116రూపాయలను అందజేశారు. ఈకార్యక్రమానికి పల్లాల కొండారెడ్డి, తాటిచెట్ల కాలేషా, డాక్టర్ మాశిలామణి హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యువత చదువును నిర్లక్ష్యం చేయకుండా క్రీడలపై కూడా మక్కువ చూపాలన్నారు. క్రీడల్లో రాణిస్తే మంచి గుర్తింపుతోపాటు శారీరక, మానసిక సంతోషం , ఆరోగ్యం లభిస్తుందన్నారు. ఎంఎంసిఎల్ నిర్వాహకులు ఇకముందు కూడా యువతను ప్రోత్సహిస్తూ క్రీడలను విరివిగా నిర్వహించాలని కోరారు. ఈకార్యక్రమంలో టోర్నమెంట్‌కు క్రీడాకారులకు రామసుబ్బారెడ్డి టోర్నమెంట్‌కు సంబంధించిన క్రికెట్ బాల్స్‌ను అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంఎంసిఎల్ నిర్వాహకులు అబ్దుల్ సలాం, షబ్బీర్ ,మహ్మద్ అబ్దుల్ , లతీఫ్ నాయక్, నాగూర్, బాజీ, అబ్దుల్ సలాం, సలాం తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఉచిత పశువైద్య శిబిరాలు



**మర్రిపాడు, జనవరి20,ప్రభాతవార్త:** మర్రిపాడు మండలంలో ఉచిత పశువైద్య శిబిరాలు జనవరి 31వరకు జరుగుతాయని పశుసంవర్ధక శాఖ ఎడి డాక్టర్ గురుజయంతి తెలిపారు. సోమవారం ఆమె మండలంలోని పల్లవోలు, నందవరం , కంపసముద్రం, పంచాయతీల్లో ఉచిత శిబిరాలను నిర్వహించారు. దూడలకు నట్టల నివారణ మందులను అందించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులు అనుకూలించక పశువులు రోగాల బారిన పడి మృత్యువాత పడుతుండడంతో రైతు ఆర్థికంగా చితికిపోతున్నాడన్నారు. రైతులకు అండగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. పశువులు దూడలు సన్నజీవాలకు నట్టల నివారణ మందులను ఉచితంగా ఇటీవల బరువు పెరిగి ఆరోగ్యంగా ఉంటాయని, పాల ఉత్పత్తి పెరుగుతుందన్నారు. వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని , గొర్రెలు, మేకలకు బొబ్బ వ్యాధి నివారణకు టీకాలు ఉచితంగా అందిస్తామన్నారు. పశువులు, గొర్రెలు, మేకలకు సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. పశువుల యజమానులు ఈఉచిత ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది పాల్గొన్నారు.

## టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుకు ఇంటర్వ్యూలు

**కందుకూరు, జనవరి 20, ప్రభాతవార్త :** స్థానిక టీఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) కందుకూరు నందు బీఎస్సీ, మ్యాథమాటిక్స్ బోధించుటకు అతిథి అధ్యాపక పోస్టునకు దరఖాస్తులు ఆహ్వానించడమైంది. కనుక ఆసక్తి కలిగిన అర్హత గల అభ్యర్థులు తమ బయోడేటాతో తమ సర్టిఫికేట్లను జతపరిచి ఈనెల 25వ తేదీ సాయంత్రం 5గంటల లోపు కళాశాల ఆఫీసు నందు నేరుగా గాని, పోస్టు ద్వారా గాని సమర్పించి ఈనెల 27వ తేదీ ఉదయం 11 గంటలకు జరగబోవు ఇంటర్వ్యూ డెమోకు హాజరు కాగలరు. కనీస అర్హత ఎంఎస్సీ మ్యాథమాటిక్స్ నందు 55 శాతం(బీసీ, ఓసీ) , 50 శాతం ఎస్సీ,ఎస్టీ, కనీస మార్కులతో ఉత్తీర్ణత కలిగి ఉండాలన్నారు. బోధన అనుభవంతో పాటు నెట్/ స్లెట్/ పీహెచ్‌డీ కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడునని, గంటకు రూ.400లుచొప్పున నెల వేతనం గరిష్టంగా రూ.28వేలు వరకు ఇవ్వబడునని, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవికుమార్ ప్రకటనలో తెలిపారు.

## ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ



**కందుకూరు, జనవరి 20, ప్రభాతవార్త :** మండలంలోని కరేడు పాతాళం వెంకట సుబ్బయ్య శ్రేష్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ రోజు రాష్ట్రీయ ఉపాధ్యాయ సంఘం(ఎస్‌టీయు) మండల శాఖ తరుపున పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. మెటీరియల్‌ను పదో తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకున్నట్లయితే మంచి మార్కులు సాధించవచ్చని ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఉచితంగా పంపిణీ చేయడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొన్నూరు శ్రీనివాసులు, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ కోటంగారి బాలేశ్వరరావు అభినందనలు తెలియజేశారు.

## 26న రిజర్వేషన్లు అనే అంశంపై చర్చ కార్యక్రమం



**కందుకూరు, జనవరి 20, ప్రభాతవార్త :** ఈనెల 26వ తేదీ ఆదివారం విజయవాడలోని లెమన్ ట్రీ ప్రీమియర్ హోటల్ నందు రిజర్వేషన్లు అనే అంశంపై చర్చ కార్యక్రమం ఉదయం 10గంటలనుండి సాయంత్రం 5గంటల వరకు భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో జరుగుతుందని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో బీసీల రిజర్వేషన్లు, కాపుల రిజర్వేషన్లు, ఇతర కులాల రిజర్వేషన్‌పై కూడా పూర్తి స్థాయిలో చర్చ జరిగేందుకు రాష్ట్రంలోని ఉపాధ్యాయ విద్యార్థి యువత వివిధ బీసీ సంఘాలు కుల సంఘాలు నాయకులు పాల్గొని చర్చా వేదిక కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. రిజర్వేషన్ శాతం పెంచకుండా బీసీ రిజర్వేషన్ లోనే వివిధ వర్గాల ప్రజలకు రిజర్వేషన్ ఇస్తూ సుమారు 60 శాతంగా ఉన్న బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. దీనిని గమనించి బీసీ జనాభా ఎంతో రిజర్వేషన్లు అంత కల్పించాలని గట్టిగా డిమాండ్ చేద్దాం బీసీ మేధావులారా మీ యొక్క ఆలోచన చర్చా వేదికలో వినిపించాలని శ్రీనివాసులు బీసీ మేధావులకు విజ్ఞప్తి చేశారు. మరి ముఖ్యంగా కుల గణాలపై విస్తృతస్థాయిలో చర్చ జరుగుతుందని శ్రీనివాసులు తెలిపారు.

## గర్భిణీలకు వ్యాక్సిన్ వేయించండి



**నెల్లూరు, జనవరి 20, ప్రభాతవార్త-వైద్యం :** ప్రతి ఆశా కార్యకర్త గర్భిణీలను గుర్తించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ వి.సుజాత డీఎంహెచ్‌ఓ కార్యాలయం నందు ఆశా నోడల్ అధికారులతో సమీక్ష, ప్రతి ఆశా కార్యకర్త ప్రతి రోజు ఇంటింటి సర్వే నిర్వహించి, అర్హులైన జంటలను కలిసి వారిలో గర్భవతులను గుర్తించి 12 వారాలలోపే వారికి టీడీ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వంగల సుజాత ఆదేశించారు. సోమవారం నగరంలోని సంతపేటలో ఉన్న డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో డాక్టర్ సుజాత ఆశా నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ హై రిస్క్ గర్భవతులను నమోదు చేసి వారిని దగ్గరలోని ఆరోగ్య కేంద్రాలకు తీసుకెళ్లి అన్ని రకాల పరీక్షలు దగ్గర ఉండి చేయించాలన్నారు. టీనేజీ లో వచ్చే గర్భములను నివారించడానికి వారికి తగిన సలహాలు సూచనలు చేశారు. బిడ్డ, పుట్టినప్పటి నుంచి ఆరు వారాల పాటు వారికి సేవలు అందించాలని అన్నారు. బిడ్డకు 3,6,9,12,15 నెలల వయసులో బిడ్డల యొక్క సరియైన ఎదుగుదలను గమనించి సేవలు వారికి అందించాలని ప్రతి గర్భవతి, బాలింతలు కిల్కారి సేవలు వినియోగించుకునేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాలన్నింటిని ఆశా నోడల్ అధికారులు విధిగా పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు నూరుశాతం సాధించే దిశగా అవసరమైన కార్యచరణ ప్రణాళిక రూపొందించి అవి క్షేత్ర స్థాయిలో సంపూర్ణంగా అమలయ్యేలా పర్యవేక్షించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఎన్‌సీడీ స్క్రీనింగ్ కింద ప్రతి ఏఎన్ఎం ఎంఎల్‌హెచ్‌పీ ప్రతి రోజు 5 ఇళ్లను ఖచ్చితంగా స్క్రీనింగ్ చేయాల్సిందిగా రాబోయే ఒక వారం లోపు నిర్దేశించిన లక్ష్యం సాధించాల్సిందిగా ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో డీఐఓ డాక్టర్ ఏ.ఉమామహేశ్వరి, డీఎంఓ హుస్సేనమ్మ, డీపీహెచ్ఎన్ఓ జి.మంజుల, ఎస్ఓ కే.సహన, డీసీఎం కిల్కారి, పీవో తదితరులు పాల్గొన్నారు.

## 2 లక్షల బీమా చెక్కును అందజేస్తున్న ఏపీజీబీ పడారుపల్లి బ్రాంచ్ మేనేజర్ డి. అజయ్‌భాస్కర్

-నామినీకి రూ.2 లక్షల బీమా చెక్కు అందజేత

- ప్రభుత్వ పథకాలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలి



**నెల్లూరు కార్పొరేషన్,జనవరి 20, ప్రభాతవార్త:** ప్రభుత్వ పథకాలను ఖాతాదారులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు పడారుపల్లి బ్రాంచ్ మేనేజర్ డి. అజయ్‌భాస్కర్ కోరారు. సోమవారం రూరల్ నియోజకవర్గ పరిధిలోని ఏపీజీబీ పడారుపల్లి బ్రాంచ్ కార్యాలయంలో ఆయన ఖాతాదారుని నామినీకి ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకానికి సంబంధించిన రూ.2 లక్షలు చెక్కును కల్లూరుపల్లి పొదుపు సంఘాల రిసోర్స్ పర్సన్ లక్కాకుల జ్యోతి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ బ్యాంకులో ఖాతాదారు అయిన కల్లూరుపల్లికి చెందిన దుగ్గిశెట్టి సునీత ఇటీవల మృతి చెందిందన్నారు. ఆమె ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకంలో వార్షిక ప్రీమియం రూ.436 లు చెల్లించి ఉందన్నారు. దీంతో ఈ పథకం ద్వారా ఆమె భర్త దుగ్గిశెట్టి కోటేశ్వరరావు నామినీ కింద మంజూరైన రూ. 2 లక్షలను అందజేయడం జరిగిందన్నారు. బ్యాంకులో ఖాతా ఉన్న ప్రతిఒక్కరు ప్రధానమంత్రి సురక్ష యోజన పథకం కింద కేవలం సంవత్సరానికి రూ.20 లు చెల్లిస్తే రూ.2 లక్షలు వరకు ప్రమాద బీమా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా ఖాతాదారులు 18 నుంచి 70 సంవత్సరాల వారికి వర్తిస్తుందన్నారు. అలాగే ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం కింద వార్షిక ప్రీమియం కేవలం రూ.436 లు చెల్లిస్తే వారికి సాధారణ మరణం కింద రూ.2 లక్షలు వరకు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ పథకం కింద 18 నుంచి 50 సంవత్సరాల వయస్సు గల బ్యాంకు ఖాతాదారులు మాత్రమే అర్హులన్నారు. ఇలాంటి మంచి పథకాలపై ఖాతాదారులు అవగాహన పెంచుకుని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు క్యాషియర్ సి. ప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్ భార్గవి తదితరులు పాల్గొన్నారు.

## ఎపి పర్యావరణ కమిటీలో కడియాల



**వింజమూరు, జనవరి20,ప్రభాతవార్త:** అమరావతిలో గ్రీన్ ఫీల్డ్ కాపిటల్ సిటీ నిర్మాణానికి జాతీయ హరిత ట్రిబ్యునల్ ద్వారా ఏర్పాటు చేసిన కమిటీలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మామ కడియాల వెంకటేశ్వర్లు కమిటీ సభ్యుడిగా ఎంపికయ్యారు. 2015లో ఇఎఎస్ శర్మ, మరికొంతమంది అమరావతి ప్రాంతం రాజధాని నిర్మాణానికి అనువైన స్థలం కాదని ముంపుకు గురవుతుందని తెలపడంతో జాతీయ హరిత ట్రిబ్యునల్ లోతైన అధ్యయనం చేసి రాజధాని నిర్మాణానికి అన్ని విధాల అనువైన స్థలమని నిర్ధారణ చేసి పర్యావరణానికి అనుగుణంగానే రాజధాని నిర్మాణం జరగాలని ఆదేశాలిచ్చారు. కడియాల వెంకటేశ్వర్లు బయాలజీ ప్రొఫెసర్‌గా ఆచార్య నాగార్జున, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో సుదీర్ఘ అధ్యాపకునిగా, శాస్త్రవేత్తగా , జీవశాస్త్ర డీన్‌గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేశారు. ప్రపంచ స్థాయి పురస్కారాల ద్వారా బ్రిటన్, అమెరికా, ఆస్ట్రేలియా దేశాల్లోని ప్రముఖ యూనివర్శిటీల్లో దాదాపు 6సంవత్సరాలు పరిశోధన చేసి ఇప్పటికి 220పరిశోధనా పత్రాలను ప్రచురించారు. ఆయన నేతృత్వంలో 12మంది విద్యార్థులు పిహెచ్‌డిలు, 8మంది ఎంఫిల్ డిగ్రీలు పొందారు. వెంకటేశ్వర్లు అత్యుత్తమ జాతీయ అవార్డులు కూడా అందుకున్నారు. పర్యావరణ శాస్త్ర పరిశోధనలో ఆయనకున్న అపూర్వ అనుభవం ఆధారంగా ఇంప్లిమెంటేషన్ కమిటీ సభ్యునిగా హరిత ట్రిబ్యునల్ నియమించిందని కాకర్ల ట్రస్ట్ కార్యాలయ ప్రతినిధులు తెలిపారు.

## రోడ్డు భద్రతా వారోత్సవాలపై అవగాహన



**సీతారామపురం జనవరి 20 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన సీతారామపురంలోని ప్రవేటు జూనియర్ కళాశాల విద్యార్థులతో సిఐ వెంకట్రావ్ రోడ్డు భద్రతా వార్సోవాలలో భాగంగా అవగాహన ర్యాలీ. ఈసందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతు హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయడం డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం మద్యం సేవించి వాహనం నడపడం,సీటు బెల్ట్ ఉపయోగించకపోవడం,మొబైల్ ఫోన్ వినియోగిస్తు డ్రైవింగ్ చేయడం ఇలాంటి చర్యలు ప్రమాదాలకు దారి తీస్తున్నాయని అన్నారు. ఈవిషయాలను విద్యార్థులతోపాటు తమ తల్లిదండ్రులకు కూడా అర్థమయ్యేలా చెప్పాలని అన్నారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించి సురక్షితంగా ఇంటికి చేరాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉదయగిరి ఎస్ఐ శ్రీనివాసులు, సీతారామపురం ఎఎస్ఐ వెంకటసుబ్బయ్య, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త మృతి తీరని లోటు - పురందరరెడ్డి



**విడవలూరు, జనవరి 20 ప్రభాత వార్త:** మండల కేంద్రం తెలుగుదేశం పార్టీలో పనిచేస్తున్న వ్యక్తి కలగుంట సుబ్రహ్మణ్యం మృతి పార్టీకి తీరని లోటు పార్టీ సీనియర్ నాయకులు పొన్నలూరు పురంధర్ రెడ్డి, ఐ టి డి పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్య వోలు సత్యం రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చే సహాయం పట్ల స్థానిక ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. అనంతరం సుబ్రహ్మణ్యం మృతి పట్ల సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో పొన్నలూరు బుచ్చిరెడ్డి, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలు ఎమ్మెల్యే దామచర్లకు పుట్టిన రోజు శుభాకాంక్షలు



**కందుకూరు, జనవరి 20, ప్రభాతవార్త :** ఒంగోలు ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్‌కు కందుకూరు తెలుగుదేశం పార్టీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఎప్పుడు ఆయు రారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో మరిన్ని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ రఫీ, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీనివాసరావు, ఉన్నం వీరస్వామిలు ఉన్నారు.

## అనుమానిత మచ్చల గుర్తింపు సర్వే కార్యక్రమం



**ఉదయగిరి, జనవరి 20, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలో సోమవారం అనుమానిత మచ్చల గుర్తింపు సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ సం దర్భంగా మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు సోమ వారం ఇంటింటి అనుమానిత మచ్చల గుర్తింపు సర్వే కార్యక్రమం ప్రారం భమైంది. ఉదయగిరి పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏఎన్ఎం నూర్జహాన్ ప్రతి ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు, అనుమానిత మచ్చలు ఏమైనా ఉన్నాయా వంటి ప్రధాన అంశాలుగా సర్వే చేప్పినట్లు తెలిపారు. కుష్టు వ్యాధి నిర్మూలన ధ్యేయంగా ఈ సర్వే చేప్టినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తల లక్ష్మీ పాల్గొన్నారు.

## 117 జీవో ఉపసంహరణపై అభిప్రాయ సేకరణ



**ఉదయగిరి, జనవరి 20, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలో సోమవారం ఉదయగిరి పట్టణంలోని స్త్రీ శక్తి భవనంలో అభిప్రాయ సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంఈఓ-2 తోట శ్రీనివాసులు పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం 117 జీవో జారీ చేసిందన్నారు. దీనిపై అనేక ఉపాధ్యాయ సంఘాలు రద్దు చేయాలని ఆందోళన కూడా చేపట్టారన్నారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం రాగానే 117 జీవో ఉపసంహరణపై ముసాయిదా ప్రవేశపెట్టి హెడ్మాస్టర్ల నుండి అభిప్రాయాలు సేకరించామన్నారు.

## పుల్లాయపల్లి పాఠశాలకు మూడు టేబుళ్లు, మూడు కుర్చీలు వితరణ



**ఉదయగిరి, జనవరి 20, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలం పుల్లాయపల్లి మండల ప్రాథమికోన్నత పాఠశాలకు దాతలు మూడు టేబుళ్లు, మూడు కుర్చీలను హెడ్మాస్టర్లు గాజులపల్లి సుబ్బారెడ్డికి సోమవారం అందజేశారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులకు దాతలు రమణమ్మ, నరసయ్యలు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకంలో భాగంగా అరటి పండ్లు స్వీట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఖాదర్ భాషా, ఆదిలక్ష్మీ, ప్రశాంత్ కుమారిలు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాలకు సిద్దం కండి : సిపిఎం



**బుచ్చి జనవరి 20 ప్రభాతవార్త** ప్రజలు సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలకు సిద్దంగా కావాలని జిల్లా నాయకులు ము త్యాల గురునాదం పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ 27 వరాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని జిల్లాలో జరుగుతున్న ప్రచార జాత సోమ వారం సాయం కాలం ఆర్టీసి బస్సు సెంటర్‌కి వచ్చింది .ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతు కేంద్రంలో రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ప్రజా వ్యతిరేఖ విధా నాలను అవలంబిస్తున్నామని దీంతో ప్రజలు నిత్యం అనేక సమస్యలతోసతమతమౌతున్నారు. రైతులన ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని అన్నారు. జిల్లా నాయకులు జొన్నలగడ్డ వెంకమరాజు మాట్లాడుతు కేంద్రంలో రాష్ట్రం లో ఉన్న ప్రభుత్వాలు మోసంచేస్తున్నాయని వారికి ఇవ్వాల్సి న రాయితీలు ఇవ్వకపో వడం, పండించిన పం టకి గిట్టుబాటు ధర లేకపోవడంతో వ్యవసా యం ప్రమాదంలో పండిందని అన్నారు. వెంటనే రైతుల్ని ఆదు కోకుంటే భవిష్యత్తులో తిండి గింజలు కూడా దొరకవని అన్నారు. సూపర్ సిక్స్ పేరుతో చంద్రబాబు నాయు డు ప్రజల్ని మోసం చేశారని విమ ర్శించారు. మహిళలకు ఇస్తామన్న 15 వందలు నెలనెల ఇవ్వడం లేదు. బస్సులో మహిళలకు ఫ్రీ లేదు. అమ్మబడి లేదు. రైతు భరోసాలేదు. చంద్రబాబు చెప్పేవన్ని బూటకపు మాటలని విమర్శించారు. సిపిఎం పార్టీనాయకులు గండవరపు శ్రీనివాసులు, శేషయ్య, చల్లకొలుసు మల్లి కార్జున, రేకుల గుంట అం కయ్య, పోతంశెట్టి శ్రీనివాసులు, గరికపాటి సురేష్, షేక్ జానీభాషా, కన్నయ్య, సిహెచ్ వి.రత్తయ్య, షేక్ ఖాదర్‌బాషా, దత్తశ్రీకోటయ్య, పార్టీ సిఐటియు కార్యకర్తలు పాల్గోన్నారు.

## నిర్మాణ పనులు తనిఖీ చేసిన క్వాలిటీ కంట్రోల్



**కోవూరు జనవరి 20 ప్రభాతవార్త :** కోవూరులోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహ సముదాయంలో జిల్లా పరిషత్ ద్వారా రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రహరీగోడ నిర్మాణ పనులను సోమవారం క్వాలిటీ కంట్రోల్ ఏఈ రామకృష్ణ నిశిత పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన చేపట్టిన ఈ ప్రహరీ గోడ నిర్మాణ పనులు నిర్దేశించిన నియమ నిబంధనలరే లోబడి చేపట్టారా అనే విషయాలపై పరిశీలన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పంచాయతీరాజ్ స్పెషల్ జేఈ తదితరులు ఉన్నారు.

## సూర్య కిరణాలతో విద్యుత్ ఆదా



**కోవూరు జనవరి 20 ప్రభాతవార్త :** కోవూరు మండలం వేగూరు గ్రామ పంచాయతీ ప్రాంగణంలో సోమవారం ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంపై గ్రామస్తులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రమేష్ చౌదరి మాట్లాడుతూ సూర్యకిరణాల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసుకుని తద్వారా విద్యుత్ వినియోగదారులు తమ ఆదాయాన్ని ఘననీయంగా పెంచుకునే అవకాశాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాయని, వీటిని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ పథకం కింద ఒక కిలో వాట్ సోలార్ ప్యానెల్ పెట్టుకుంటే 30 వేలు, రెండు కిలో వాట్ పెట్టుకుంటే 60 వేలు, మూడు కిలో వాట్ ప్యానెల్ పెట్టుకుంటే 78 వేలు ప్రభుత్వం నుంచి సబ్సిడీ వస్తుందన్నారు. ఈ సోలార్ ప్యానెల్ ఒక కిలో వాట్‌కు 120 యూనిట్లు, రెండు కిలో వాట్‌లకు 240 యూనిట్లు, మూడు కిలో వాట్లకు 360 యూనిట్లు ఉత్పత్తి జరుగుతుందన్నారు. వీటి వలన ఎక్కువ మొత్తంలో వచ్చే విద్యుత్ బిల్లుల నుంచి విముక్తి పొందవచ్చన్నారు. ఈ సోలార్ ప్యానెల్స్ కోసం బ్యాంకులు 7.5 శాతం వడ్డీతో రుణాలు కూడా అందజేస్తుందన్నారు. మూడు కిలో వాట్‌ల సోలార్ ప్లాంట్ పెట్టడానికి సుమారు 2.10 లక్షలు ఖర్చు అవుతుందని అందులో వినియోగదారుడు 30 వేలు పెట్టుకుంటే మిగిలిన మొత్తానికి బ్యాంకు ద్వారా రుణ సౌకర్యం పొందవచ్చన్నారు. ప్రస్తుతం విద్యుత్ ఉత్పత్తికి సహజ వనరులైన బొగ్గు, గ్యాస్ ఎక్కువగా వాడుతున్నామని, భూమిలో ఉన్న బొగ్గు వనరులు రోజురోజుకు తగ్గిపోతుందన్నారు. ఇంకో వంద సంవత్సరాలు మాత్రమే బొగ్గు నిల్వలు ఉంటాయని, దీనిని దృష్టిలో పెట్టుకుని ఇంధన వనరులను పొదుపు చేయాల్సి న బాధ్యత అందరిపై ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న ఈ సబ్సిడీ పథకాన్ని వినియోగదారులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ట్రాన్స్‌కో డీఈ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏఈ రమేష్‌బాబు, గ్రామస్తులు ఉన్నారు.

## ఉత్సవ మూర్తులకు ఊరేగింపు



**కోవూరు జనవరి 20 ప్రభాతవార్త :** కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో సోమవారం పుష్యమాసం బహుళ సప్తమి పర్వదినం సందర్భంగా శ్రీశైల దేవస్థానం నుంచి విచ్చేసిన ఉత్సవ మూర్తులకు గ్రామంలో మేళతాళాలు, మంగళవాయి ద్యాలు, కేరళ వాయిద్యాల నడుమ పెద్ద ఎత్తున గ్రామస్తులు స్వాగతించారు. ఈ సందర్భంగా శ్రీశైల దేవస్థానం నుంచి వచ్చిన వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను ఈ సందర్భంగా నిర్వహించారు. గ్రామ పొలిమేర నుంచి కోదండరామ స్వామి దేవస్థానం వరకు ఈ ఉత్సవ మూర్తులను ఏర్పాటు చేసిన పూల రథంకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తిరుమూరు అశోక్‌రెడ్డి , వాణి దంపతులతో పాటు వారి కుటుంబ సభ్యులు, పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు జనవరి 20 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ద్వారా ఈ నెల 20వ తేది నుంచి 31 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిని పాడి రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు, లేగుంటపాడు గ్రామాల్లో సోమవారం రెండు బృందాలచే ఈ ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ముందు చూపుతో ఈ ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో పశువులకు సూడి నిర్ధారణ పరీక్షలు, గర్భకోశ వ్యాధుల చికిత్సలు, వ్యాధి నిరోధక టీకాలు , నట్టల నివారణ మందులను అందజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఈ శిబిరాల్లో రెండు బృందాలు కలిసి 413 సాధారణ కేసులు , 7 గర్భకోశ సంబంధిత కేసులు, 8 పశువులకు సూడి పరీక్షలు, 3 పశువులకు కృత్రిమ గర్భోత్పత్తి , 310 పశువులకు, దూడలకు నట్టల నివారణ మందును అందజేశారు. ఈ కార్యక్ర మంలో పశు వైద్యులు డాక్టర్ షబానా, డాక్టర్ ప్రీతి సాల్మన్, ఆత్మ మాజీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సునీల్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ ప్రమీలమ్మ, పశు సహాయకులు రైతులు ఉన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటించండి .. హీరోలుగా జీవించండి



**కలిగిరి జనవరి 21 ప్రభాతవార్త** బైకులు నడిపే ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్స్ రూల్స్ పాటిం చి, పోలీసులతో సహకరించి తమ జీవితాలను సుందరవనంగా తీర్చిదిద్దుకోవాలని కలిగిరి సిఐ వెంకటరమణ సూచించారు. సోమవారం జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా కలిగి రిలో విద్యార్థులు, పుర ప్రజలచే పోలీసులు ర్యాలీ నిర్వహించారు. కలిగిరి బస్టాండ్‌లో మానవ హా రంచేశారు. సిఐ మాట్లాడుతు రోడ్డు యాక్సిడెం ట్లు, డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు, ట్రాఫిక్‌రూల్స్, వాహనాలు లైసెన్స్‌లు కార్యక్రమాలు, ట్రాఫిక్ రూల్స్, వాహనాల లైసెన్స్‌లు ఇన్సూరెన్స్ తదితర విషయాలపై విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించారు. అదే విధంగా ప్రజలు వాహనదారులు కూడా పోలీసులతో సహకరించి ఎలాంటి గొడవలు లేకుండా సమా జంలో మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. వాక్తన్ కార్యక్రమలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ ఉమాశంకర్, ఏఎస్ఐ పోలీస్ సిబ్బంది, పుర ప్రజలు పాల్గోన్నారు.

## బాధ్యత నిలబెట్టుకున్న ఆరోగ్య సిబ్బంది



**ఉదయగిరి, జనవరి 20, ప్రభాతవార్త** తాము విధులు నిర్వహించే చోట లేకున్నా కూడా తమ బాధ్యతను గుర్తించి బాధ్యత నిలబెట్టుకున్న ఆరోగ్య సిబ్బందిపై ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. వైద్యశాలకు వెళ్తేనే సరిగ్గా పట్టించుకోని కొందరు అధికారులు ఉన్న నేటి కాలంలో తాము వస్తున్న దారిలో ప్రమాదం జరిగిగాయాలతో ఉన్న వారికి ప్రథమ చికిత్స చేసి వైద్యశాలకు తరలించి ఆదర్శంగా నిలిచారు. మండల పరిధి లోని అప్పసముద్రం హెల్త్ అసిస్టెంట్ ఎండీ మన్సూర్ అలీ, ఎంఎల్‌హెచ్‌పీ ఆనంగి సురేష్‌బాబు భోజన విరామంలో సోమవారం ఇంటికి వస్తున్న సందర్భంలో ఉదయగిరి దుత్తలూరు జాతీయ రహదారిపై ప్రమాదం జరిగి పడి ఉన్న క్షతగాత్రులను గుర్తించి ప్రథమ చికిత్స అందించడమే కాకుండా ఆటోలో తీసుకుని వెళ్లి ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించి వైద్యం అందేలా చేశారు. గాయపడిన వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి తిరిగి తమ విధులకు వెళ్లారు.

## రోడ్డు భద్రతా వారోత్సవాలలో స్పాట్‌లను పరిశీలించిన మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాములు



**సంగం జనవరి 21 ప్రభాతవార్త** రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా సంగం మండలంలో కోలగట్ల, పెరమన, దువ్వూరు వద్ద బ్లాక్ స్పాట్‌లను మోటార్ వెహికల్ ఇనస్పెక్టర్ రాములు, ఎస్ఐ రాజేష్ పరిశీ లించారు. వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని ఆయన సూచించారు. ద్విచక్ర వాహనదారులుహెల్మెట్ ధరించాలని అన్నారు. మద్యసేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. మంచు సమయంలో ప్రయాణాలు చేయరాదని చెప్పారు. వాహనాలు అతివేగంగా నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.

## ఇంటిపన్నులు,పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టండి



**సంగం జనవరి 21 ప్రభాతవార్త** సంగం ఎంపిడిఒ కార్యాలయంలో ఇంటి పన్నులు వసూలు, పారిశుద్ధ్యం, ప్రభుత్వ పథకాలు అమలు తీరుపై పంచాయితీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ షాలెట్, ఈఒపిఆర్‌డి ప్రసాద్ పంచాయితీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. ఇంటి పన్ను పూర్తి స్థాయిలో వసూలు చేయాలని అన్నారు. గ్రామాలలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వారు పేర్కున్నారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు తదితరులున్నారు.

## సముద్రతీరంలో తాబేళ్ల మరణాలకు అడ్డుకట్టవేసి రక్షించాలి



**కావలి, జనవరి20 ప్రభాతవార్త** కావలి తుమ్మలపెంట సముద్రతీరంలో వందలాది తాబేళ్లు మరణిస్తున్నాయని, ఆ మరణాలకు అడ్డుకట్టవేసి తాబేళ్లను రక్షించాలని కావలి 'కలయిక' విజ్ఞా నకేంద్రం బాధ్యులు సోమవారం కావలి ఆర్డీఓ వంశీ కృష్ణను కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఈ విజ్ఞానకేంద్రం కన్వీనర్లు జి.రాంప్రసాద్, యిలింద్రలావణ్య, సలహాదారులు చాకలికొండ శారదలు మాట్లాడారు. ఇటీవల తుమ్మలపెంట సముద్రతీరానికి వెళ్లినపుడు సంతానోత్పత్తికోసం ప్రతిఏడాది నవంబర్, డిసెంబర్ నెలల్లో సముద్రతీరానికి చేరుకున్నట్లే వచ్చిన ఉభయచరాలైన వందలాది తాబేళ్ల ప్రాణాలు పోగొట్టుకోవడం కళ్లారాచూడడం జరిగిందన్నారు. జీవకారుణ్యంతో వాటిని రక్షించే ప్రయత్నం చేసిన కలయిక విజ్ఞానకేంద్రం కన్వీనర్లు రాంప్రసాద్, లావణ్యలు అనితెలిపారు. ఒకేఒక్క తాబేలును రక్షించగలిగామన్నారు. ప్రకృతి సమతుల్యత కాపాడబడాలంటే ఏ జీవులు ఎంతశాతం ఉండాలో అంతశాతం ఉండాలన్నారు. ఈ బాధ్యత ప్రతివ్యక్తి గుర్తించాలన్నారు. ఈ విషయంపై సానుకూల ఆదేశాలిచ్చి తక్షణచర్యలు చేపట్టాలని డిమాండ్‌చేశారు. మత్స్యశాఖ, పశుసంవర్ధకశాఖ, అటవీశాఖలకు తగు ఆదేశాలిచ్చి తీరానికి వచ్చే తాబేళ్లను రక్షించాలని ఆర్డీఓను కోరడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డిల దృష్టికి తీసుకువెళతామన్నారు. ఫారెస్ట్‌శాఖ అధికారులుకూడా కలిసి వినతిపత్రాన్ని అందచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటిసభ్యులు ఎన్.సాయిరాంప్రసాద్, ఎం. మాలకొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నేడే డయల్ యువర్ ఆర్‌టిసి డిఎం



**కావలి, జనవరి20 ప్రభాతవార్త** మంగళవారం ఉదయం 11 గంటలనుండి 12 గంటలవరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కా వలి ఆర్‌టిసి డిపోమేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. ఆయన సోమ వారం మాట్లాడారు. ప్రజలు, ప్రయాణీకులు తమ సమస్యలు, సూచనలను 9959225643 నెంబరుకు ఫోన్‌చేసి తెలపాలన్నారు. వీలైన అన్ని సమ స్యలు వెంటనే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. గత డయల్ యువర్ డిఎం కార్యక్రమాలలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను దాదాపుగా అన్నింటిని పరి ష్కరించామన్నారు. తమ డిపో పరిధిలోని కావలి, జలదంకి, కలిగిరి, బోగో లు, కొండాపురం, దగదర్తి ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## విద్యార్థులందరూ తమతమ సచివాలయాల్లో పేర్లు నమోదుచేసుకోవాలి : మున్సిపల్ కమీషనర్



**కావలి, జనవరి20 ప్రభాతవార్త** కావలి మున్సిపాలిటి పరిధిలో చదువుతున్న విద్యార్థులందరూ తమతమ సచివాలయాల్లో పేర్లు నమోదుచేసుకోవాలని కావలి మున్సిపల్ కమీషనర్ జి.శ్రావణ్‌కుమార్ తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిపాఠశాలలో అపార్ ఐడీస్‌ను ఏర్పాటు చేశారని, అందువల్ల ప్రతి విద్యార్థి వారివారి సచివాలయాల్లోని కార్యదర్శులవద్ద విద్యార్థులపేర్లు, వివరాలు వెంటనే నమోదుచేసుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమపథకాలు పొందాలంటే వారివారి పరిధిలోని సచివాలయంలో విధిగా విద్యార్థుల పేర్లు, వివరాలు నమోదుచేసి ఉండాలన్నారు. మున్సిపాలిటి పరిధిలోని విద్యార్థుల తల్లిదండ్రులు వారి బిడ్డలపేర్లు సచివాలయాల్లో నమోదు చేయించుకోవాలన్నారు.

## కొండాయపాలెం పంచాయతీలో భూ అక్రమాలపై ఎమ్మార్వోకు ఫిర్యాదు



**ఉదయగిరి, జనవరి 20, ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని కొండాయపాలెం పంచాయతీ సర్వే నెంబరు 1048/2లో 2.71 ఎకరాల భూమిని ఆక్రమించి చదును చేస్తున్నారని ఉదయగిరి కి చెందిన బెజవాడ బాల గురవయ్య తహశీల్దార్ ఎం. సుభద్రకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి బెజవాడ గురవయ్యకు 1999లో రెవెన్యూ శాఖ భూమి ఇచ్చారన్నారు. పలుమార్లు రెవెన్యూ అధికారులకు తెలిపిన న్యాయం చేయటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని ఆక్రమణ దారుల చెర నుండి తమ భూమిని తమకు అప్పగించాలని కోరారు.

## పుల్లాయపల్లిలో పశువైద్య శిబిరం



**ఉదయగిరి, జనవరి 20, ప్రభాతవార్త** మండలం పుల్లాయపల్లిలో సోమవారం పశువైద్య శిబిరం ఏర్పాటుచేశారు. ఉదయగిరి వెట ర్నరీ ఏడీఏ శశిధర్ మాట్లాడుతూ నట్టల నివారణకు ప్రత్యేక చర్యలుచేపట్టామన్నారు. డివార్మింగ్‌తో పాటు పశువులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. పశువులకు డివార్మింగ్ ద్రవకాన్ని తాపించారు. కుర్రపల్లి వైద్యులు వినయ్‌కుమార్, వెటర్నరీ అసిస్టెంట్ కిషోర్ పాల్గొన్నారు.

## ఎరువులు పురుగుమందులు దుకాణాలను తనిఖీ



**ఉదయగిరి, జనవరి 20, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరి పట్టణంలోని పలు ఎరువులు, పురుగు మందులు దుకాణాలపై వ్యవసాయశాఖ అధి. కారులు సోమవారం తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా పలు రికార్డులు, స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలిం చారు. అనంతరం గూడెంలో నిల్వ ఉంచిన ఎరు వులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తనిఖీ అధికారి శ్రీనివాస రావు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన ఎరువులు విత్తనాలు అందించాలని, ఎరువుల కొరత లేకుండా చూడాలని సూచించారు. రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఏడీ చెన్నారెడ్డి, ఏవో ఆంజనేయ నాయక్, ఎరువుల దుకాణం దారులు పాల్గొన్నారు.

## కళాశాల పరీక్ష కేంద్రం తనిఖీ



**ఉదయగిరి, జనవరి 20, ప్రభాతవార్త** మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాల నందు సోమవారం ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ పీఠాధిపతి చెరుకూరి శ్రీనివాసరావు తమ అధికారిక పర్యటనపై మేకపాటి గౌతం రెడ్డివ్యవసాయ కళాశాలకు విచ్చేసి కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ గోపికృష్ణతో కలిసి వివిధ విభాగాల పనితీరును పరిశీలించి విభాగాధిపతులకు తగు సూచనలు ఇచ్చారు. కళాశాల పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగావిద్యార్థుల నైపుణ్య అభివృద్ధికై భారత వ్యవసాయ పరిశోధన మండలి వారిచే సూచించబడిన విద్యా విషయక పాఠ్యాంశంలో భాగమైన ఓయెస్టర్ పుట్టగొడుగుల పెంపక కేంద్రాన్ని సందర్శించి అక్కడ చేపట్టిన విధి విధానాలను ప్రశంసించారు. తదుపరి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉదయగిరిలో మేకపాటి గౌతమ్ రెడ్డి వ్యవసాయ కళాశాల ఉనికిని రాష్ట్రం, దేశం, ప్రపంచానికి చాటి చెప్పేలా కృషి చేయాలని సందేశానిచ్చారు. చివరగా అధ్యాపక, అధ్యాపకేతర బృందం చేసిన చిరు సన్మానాన్ని జ్ఞాపికను తీపి గుర్తుగా స్వీకరించారు. విభాగాధిపతులు డాక్టర్ జి.రఘునాథరెడ్డి, డాక్టర్ ఏపీఎస్ దుర్గా ప్రసాద్, డాక్టర్ ఎం.కిషన్ తేజ్, డాక్టర్ జి.రమేష్, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమానిత మచ్చల గుర్తింపు



**సంగం జనవరి 21 ప్రభాతవార్త** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు సోమవారం ఇంటింట అనుమానిత మచ్చల గుర్తింపు కార్యక్రమాన్ని సంగం డాక్టర్లు పరిక్షిం చారు. సంగం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల అన్నిగ్రామాలలో ఈ సర్వే మొదలైంది. ఆశావాలింటరీ ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరి శరీరం పరీక్ష చేసి అనుమానిత మచ్చలు ఉన్న ఎడల ప్రాథమిక ఆరోగ్యమునకు రెఫర్ చేస్తారని చెప్పారు. డాక్టర్లు పరీక్షించి ఇది ప్రమాదకరమైన మచ్చ (కుష్టు) అయితే గుర్తించి ఆరు నెలలు కానీ లేదా సంవత్సరం కానీ ట్రీట్మెంట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కుష్టు వ్యాధిని త్వరగా గుర్తిస్తే అంగవైకల్యాన్ని గుర్తించ వచ్చునని తెలిపారు. సంగం డాక్టర్ అశోక్, వైద్యసిబ్బంది పాల్గోన్నారు.

## దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ



**అనుమన ముద్రం పేట, జనవరి20, ప్ర భాత వార్త** :మండలంలోని ఎంపిడిఒ కార్యాలయంలో సోమవారం దివ్యాంగులకు, వయోవ ృద్ధులకు ఉపకరణాలు అంద జేసేందుకు కేంద్ర ప్రభుత్వ సంస్థ, సంయుక్త ప్రాంతీయ కేంద్రం నెల్లూరు వారి సహకారంతో ఎంపిడిఒ ప్రసన్నకుమారి ఆధ్వర్యంలో క్యాంప్ నిర్వహించారు. ఈక్యాంప్‌లో 31మంది వికలాంగులు, 21మంది వయోవృద్ధులు హాజరయ్యారని వారిని పరిక్షించి మూడు చక్రాల బండ్లు 7, వినికిడియంత్రాలు 15, వీల్‌చైర్లు 15, బ్యాటరీ మూడు చక్రాల సైకిళ్ళు 5, ఇతరములు 10మందికి అందజేశామని నిర్వాహకులు తెలిపారు. పునరావాస అధికారి ప్రవీణ్‌కుమార్, టెక్నీషియన్ స్తుతిలిక మిశ్రా , స్పెషల్ ఎడ్యుకేటర్ రఘు పాల్గొన్నారు.

## ఎల్సిడీసీపై అవగాహన తప్పనిసరి



**నెల్లూరు, జనవరి 20, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని ఎన్టీఆర్ నగర్‌లో ఉన్న అర్బన్ కేంద్రంలో లెపర్సీ కేస్ డిడక్షన్ క్యాంపెన్(ఎల్‌సిడీసీ) 2025 కార్యక్రమాన్ని శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ వంగల సుజాత ప్రారంభించారు. సుజాత మాట్లాడుతూ లెపర్సీ కేస్ డిడక్షన్ క్యాంపెయిన్ జిల్లాలో ఈనెల 20వ తేదీ నుండి వచ్చే నెల రెండో తేదీ వరకు జరుగుతుందని ప్రతి ఒక్క ఆరోగ్య సిబ్బంది కూడా ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించి ఎవరికైతే స్పర్శలేని మచ్చలు ఉంటాయో వారందరిని గుర్తించి వారి అందరి డీటెయిల్స్‌ని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తూ స్థానిక వైద్యాధికారికి, స్థానిక డీపీఎంఒలకి తెలియజేయాలన్నారు. అవగాహన తప్పనిసరిగా కల్పించాలన్నారు. ఎటువంటి అంతరాయం లేకుండా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రతి ఒక్క ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొనాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్‌కే ఖాదర్‌వలీ, టీహెచ్‌వార్డు మెడికల్ డాక్టర్ సునీత, డిస్టిక్ న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేంద్రబాబు, ఫిజియోథెరపిస్టు డాక్టర్ నరసింహులు, నారాయణ, డీపీఎంఒలు డాక్టర్ బీవీ సుబ్బయ్య, రమణారెడ్డి, ప్రసాదాచారి, స్థానిక మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ సమీరా, డాక్టర్ విష్ణు ప్రియ, సీఓ విజయలక్ష్మీ, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## జయప్రకాష్, గోపి శ్రీనివాస్‌లని సన్మానించిన యాకసిరి



**నెల్లూరు, జనవరి 20, ప్రభాతవార్త-వైద్యం** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నెల్లూరు జిల్లా ఎన్నికల పరిశీలకులు వల్లూరు జయప్రకాష్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాస్‌లు సంస్థాగత నెల్లూరు జిల్లా అధ్యక్షుడి ఎన్నికల సందర్భంగా నెల్లూరుకు సోమవారం విచ్చేశారు. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు యాకసిరి ఫణిరాజు నగరంలోని రామ్మూర్తి నగర్‌లో ఉన్న జిల్లా కేంద్ర కార్యాలయంలో వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగరాల సురేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోసూరు బాలయ్య గౌడ్, ఉపాధ్యక్షులు రాపూరు ప్రసాద్, జయచంద్ర, గొల్లప్రోలు రవి, శివ, కార్యదర్శులు గుంజి కృష్ణ, సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు గుంజి రాజేష్, దోనిపర్తి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఓబీసీ మోర్చా నాయకులు తమ సంస్థాగత లక్ష్యాలను, భవిష్యత్ కార్యచరణ ప్రణాళికలను గురించి చర్చించారు. నాయకుల సేవలను ప్రశంసిస్తూ, పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం అయ్యేలా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## ఇంటి స్థలాలకోసం ధరఖాస్తు చేసుకోండి



**సంగం జనవరి 21 ప్రభాతవార్త** సొంత స్థలాలు ఉండి నూతన కాలనీ ఇల్లుకావాల్సి న వారు సచివాలయంలోనమోదు చేసుకోవాలని సంగం హౌసింగ్ ఏఇ గౌస్ మొహుద్దీన్ తెలిపారు. నమోదు చేసుకునే వారు తప్పకుండా భార్య భర్త రేషన్‌కార్డు, బ్యాంకు పాస్‌బుక్, ఇన్‌కం సర్టిఫికేటు ,కుల దృవీకరణపత్రం తీసుకొని రావాలని ఆయన సూచించారు. పూర్తిగా శిథిలావస్తుకు చేరుకున్న ఎస్‌టి కుటుంబాలకు నూరు శాతం కాలనీ ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఎస్‌టి కుటుంబాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## కావలి కాలువ డిస్ట్రిబ్యూటరీ కమిటీ సమావేశం



బిట్రగుంట జనవరి 20 ప్రభాతవార్త: కావలి కాలువ డిస్ట్రిబ్యూటర్ కమిటీ సమావేశం చైర్మన్ కండ్ల గుంట.మదు బాబు నాయుడు అధ్యక్షతన బోగోలు లోని సోమశిల ప్రాజెక్టు కార్యాలయంలో సోమవారం జరిగినది .ఈ సమావేశం లో నీటి సంఘం అధ్యక్షులు పాల్గొని పలు తీర్మానాలు చేయడం జరిగినది కావలి కాలువ కు వచ్చు నీటిని పెంచాలని 650 క్యూసెక్కులు చేయాలని, ఎస్వీపీఎం చివరి ఆయకట్టుకు ,దామవరం మైనర్ కాలువ చివరి ఆయకట్టుకు కు చామదల మైనర్ కాలువ చివరి ఆయకట్టుకు నీరు అందించేందుకు షెడ్యూల్ తయారు చేయడం కాలువ మిద ఉన్న మోటార్లు వారంలో కాలువ సగ భాగం వరకు మూడు రోజులు సగం నుంచి చివరి వరకు మూడు రోజులు మోటార్లు ఆన్ అండ్ ఆఫ్ సిస్టమ్ ప్రకారం మోటార్లు వేయాలని రైతులను కోరుతూ బోగోలు సబ్ డివిజన్ కార్యాలయం 30 సంవత్సరాలు గా రెంటెడ్ ప్రైవేటు బిల్డింగ్ లో ఉన్న కారణముగా సొంత బిల్డింగ్ నిర్మాణం కొరకు స్థలం కేటాయింపు చేయాలని తహసీల్దార్, ఎంఎల్ ఏ ని కోరుతూ తీర్మానించారు.

**-టెంపరరీ లష్కర్ లను ఏర్పాటు చేయాలని,-కాలువల షట్టర్ లు రిపేర్ చేయాలని కోరుతూ**

అజెండ్లో ఆమోదించిన తీర్మానాలు పై అధికారులు కు ఎంఎల్ఏ కు పంపించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నీటి సంఘం అధ్యక్షులు, ఉపాదక్షులు, మండల టిడిపిఅధ్యక్షుడు ఎం.నాగేశ్వర్ రావు రైతుల పక్షాన కొన్ని సూచనలు ఎస్వీపీఎం 1 అధ్యక్షుడు యర్రం.వెంకటేశ్వరరెడ్డి, ఎస్ విపిఎం 2 అధ్యక్షుడు యాన్నబత్తిన రమణయ్య, కాకు రమణయ్య చామదల మైనర్ కాలువ అధ్యక్షుడు కృష్ణా రెడ్డి, హరిబాబు, రైతు నాయకులు దేగా.మాల్యాద్రి , దేగా.వెంకయ్య మారుబోయిన.గోపాల్. దామవారం మైనర్ ఉపాధ్యక్షుడు కప్పేర రాధా కృష్ణ బోగోలు రైతు నాయకులు మద్ది బోయిన వెంకటేశ్వర్లు చేబ్రోలు శ్రీదర్, బసి రెడ్డి, రైతుసంఘాల అధ్యక్షులు, సోమశిల సబ్ డివిజన్ డిఈ సత్యప్రసాద్, ఏఈ లు మాధవరావు, వెంకటేష్, గిరికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కోవూరుపల్లి లో రీసర్వే ప్రారంభం




బిట్రగుంట జనవరి 20 ప్రభాతవార్త: బోగోలు మండలం కోవూరు పల్లి గ్రామం నందు సోమవారం రీ సర్వే కార్యక్రమను తహసీల్దార్ సురేషకుమార్ ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో అవగాహన కలిగించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో మండల టిడిపి కన్వీనర్ ఎం. నాగేశ్వరావు, ప్రధాన కార్యదర్శి ఎల్. సుధీర్ బాబు, గ్రామ టిడిపి నేతలు ఇందూపూరు రాంమోహనరెడ్డి, నాటకారాణి భాస్కర్, సర్వేర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు, పాల్గొన్నారు...

## అయ్యవారిపల్లిలో పశువైద్యశిబిరం



**సీతారామపురం జనవరి20 ప్రభాతవార్త** సీతారామపురం మండలం అయ్యవారిపల్లి గ్రామంలో సోమవారం పశువైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఉదయగిరి వెటర్నటీ ఏడి శశిదర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతు నట్టల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని అన్నారు. డివార్మింగ్‌తో పాటు పశువులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం పశువులకు డివార్మింగ్ ద్రావకాన్ని ఇచ్చారు విఏ.బేబి, డిహెచ్‌ఎలు శ్వేత, విజయ్, శ్రీను, శైలేంద్ర, విఏఏ నాగేంద్ర తదితరులు పాల్గోన్నారు.

## అపోలోలో చికిత్స పొందుతున్న పలువరిని పరామర్శించిన మంత్రి ఆనం



**నెల్లూరు, జనవరి 20, ప్రభాతవార్త-వైద్యం :** నగరంలోని చిల్డ్రన్స్ పార్క్ సమీపంలో ఉన్న అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆనం నారాయణరెడ్డికి సన్నిహి తులైన వారిని, సోమవారం రామ నారాయణరెడ్డి అపోలో ఆసుపత్రికి వెళ్లి, కలువాయి మండలం పర్లకొం డకి చెందిన బుజ్జిబాబు, అనంతసాగరం మండలం మంచాలపల్లి నాయకులు రాజారెడ్డి, రాపూరు మండలానికి చెందిన ఎల్‌పీసీ తిరుపాల్‌రెడ్డి, రిటైర్డ్ డీఎస్పీ రవీంద్రారెడ్డిల ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. వారు త్వరగా కోలుకోవాలని రామనారాయణరెడ్డి ఆకాంక్షించారు.

## రుగ్మతలకు శాశ్వత పరిష్కారం ఆయుర్వేదం

- వైద్యశాలను ప్రారంభించిన జ్ఞానప్రసూన



**నెల్లూరు, జనవరి 20, ప్రభాతవార్త-వైద్యం :** అన్ని రుగ్మతలకు శాశ్వత పరిష్కారానికి ఆయుర్వేదం ద్వారా పొందవచ్చని ఎస్వీ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎస్.జ్ఞాన ప్రసూన తెలిపారు. నగరంలోని స్థానిక చిల్డ్రన్స్ పార్క్ రోడ్డులో డాక్టర్ విందోష్ నూతనంగా వైద్య ఆయుర్వేదిక్ క్లినిక్, లల్లి ఫార్మసీని ఎస్వీ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.జ్ఞాన ప్రసూన, డాక్టర్ హరినాథ్‌లు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతిలో ఆయుర్వేదిక్ ఉన్నత విద్యను అభ్యసించి, తర్ఫీదు పొందిన డాక్టర్ విందోష్ నెల్లూరు నగరంలో ఆయుర్వేద క్లినిక్‌ను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ విందోష్ మాట్లాడుతూ ఆయుర్వేదంలో అన్ని రకాల రుగ్మతలకు తమ వద్ద అన్ని రకాల చికిత్సలకు వైద్య సదుపాయం కలదని చిన్న పిల్లలకు పెద్దవారికి తమ వద్ద ఆయుర్వేదంలో తర్ఫీదు పొందిన వివిధ వైద్యులు ఉన్నారని కావున నెల్లూరు జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

## వైభవంగా శతరుద్రాభిషేకం



**కోవూరు జనవరి 20 ప్రభాతవార్త :** కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి ఆలయ ప్రాంగణంలో సోమ వారం గ్రామ దత్తత నాయ కుడు తిరుమూరు అశోక్‌రెడ్డి, మాజీ సర్పంచ్ తిరు మూరు వాణిల సౌజన్యంతో పుష్యలమాస బహుళ సప్తమి పర్వదినం సంద ర్భ ంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసి ఉన్న శివలింగానికి మహా న్యాస పూ రక శత రుద్రాభిషేక పూజలను రుత్వికుల పర్యవేక్షణలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో శాంతిహోమం, విశేష బస్మాభిషేక పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టు పక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తులందరూ ప్రాంగణంలో ఏర్పాటు చేసి ఉన్న 9 అడు గుల శివలింగానికి పాలతో అభిషేకం చేసే కార్యక్రమాన్ని నిర్వాహకులు కల్పిం చారు.

**- భారీ స్థాయిలో అన్నదానం**

ఆలయ ప్రాంగణంలో శత రుద్రాభిషేకం సందర్భంగా నిర్వాహకులు భారీస్థాయిలో అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగించారు. మధ్యాహ్నం 1 గంట నుంచి రాత్రి 8 గంటల వరకు భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిరాటంకంగా కొనసాగించేలా నిర్వాహకులు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో విశేష సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

## ఈనెల 31వ తేదీన వెంకటరావుపల్లెలో సివిల్ రైట్స్‌డే కార్యక్రమం



**ఉదయగిరి, జనవరి 20, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం తహశీల్దార్ మాట్లాడుతూ ఈనెల 31వ తేదీన శుక్రవారం ఉదయగిరి మండల వెంకటరావు పల్లెలో సివిల్ రైట్స్‌డే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ ఎం.సుభద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 31వ తేదీ సాయంత్రం 4గంటలకు ఎస్సీ, ఎస్టీ కాలనీలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా కాలనీలో ఏమైనా ప్రధానమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి చొరవ చూపుతామని ఆమె తెలిపారు.

## స్వచ్ఛ ఆంధ్రలో ఇది కనపడలేదా



- డీఈ కార్యాలయంపై పిచ్చి మొక్కలు

**కోవూరు జనవరి 20 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్ర మంలో భాగంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు క్లీన్ అండ్ గ్రీన్ చేసుకోవాలని స్పష్ట మైన ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగి ంది. మండలంలోని పలు శాఖలు ఈ కార్యక్రమాలు నిర్వహించినా కొన్ని శాఖ ల్లో ఆ ఊసే లేకపోవడం గమనార్హం. స్థానిక తాలూకా కార్యాలయ ప్రాంగణంలో ఉన్న పంచాయతీ రాజ్ డీఈ కార్యాలయం పైన పిచ్చి మొక్కలు మొలిచి అధ్వాన్నంగా మారినా సంబంధిత శాఖలో ఇసుమంతైనా స్పందన లేకపోవడం గమనార్హం. ప్రభుత్వం శాఖలో పనిచేసే వారే వీటిపై ఆశించిన మేర దృష్టి పెట్టిన దాఖలాలు లేకపోవడంతో ప్రజలు ఏ విధంగా చేస్తారనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రతి నెల మూడవ శనివారం ఈ స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని పారదర్శకంగా అన్ని శాఖలు నిర్వహించేలా జిల్లా అధికారులు చొరవ తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## వైభవంగా శివపార్వతుల కళ్యాణం



**కోవూరు జనవరి 20 ప్రభాతవార్త :** కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానం ప్రాంగణంలో పుష్యమాస బహుళ సప్తమి సోమవారం తిరుమూరు అశోక్‌రెడ్డి, వాణి దంపతుల ఆధ్వర్యంలో లోక కళ్యాణార్థం శ్రీశైల భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి వార్లకు శాంతి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశైల దేవస్థానం నుంచి వచ్చిన వేద పండితుల ఆధ్వర్యంలో ఈ కళ్యాణ కార్యక్రమాన్ని కడు కమనీయంగా భక్తులకు వివరించారు. అనంతరం కళ్యాణ కార్యక్రమంలో భాగంగా భక్తులందరికీ నిర్వాహకులు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకళ్యాణ కార్యక్రమంలో తిరుమూరు అశోక్‌రెడ్డి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నెల్లూరు నగరపాలక సంస్థ కార్మికుడి కుటుంబానికి మేయర్ భరోసా



**నెల్లూరు కార్పొరేషన్,జనవరి 20, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థలోని చెత్త సేకరణ వాహనం డ్రైవర్ గా పనిచేస్తూ అనారో గ్యంతో మృతి చెందిన చెరుకూరు సుబ్రహ్మణ్యం పార్థీవదేహానికి నెల్లూ రు నగర మేయర్ స్రవంతి జయ వర్ధన్ దంపతులు నివాళులు అర్పి ంచి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మేయర్ స్రవంతిజయవర్ధన్ మాట్లాడుతూ నెల్లూరు నగర పాలక సంస్థకు చెందిన కార్మికుడు చెరుకూరు సుబ్రహ్మణ్యం అకాల మరణం బాధాకరం అని తెలియజేశారు. సుబ్రహ్మణ్యం కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం,నగరపాలక సంస్థ నుండి సుబ్రహ్మణ్యం న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని అని తెలియజేశారు.

## టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్న బూదళ్ళ



**చేజర్ల జనవరి 20 ప్రభాతవార్త :** చేజర్ల మండల తెలుగుదేశం పార్టీనాయకులు సొసైటీ అద్యక్షులు బూదళ్ళ వీర రాఘవరెడ్డి సోమవారం శాశ్వత సభ్యత్వం స్వీకరించారు. చేజర్ల మండలంలోని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాళ్లూరు గిరినాయుడు సూచన మేరకు శాశ్వత సభ్యత్వం స్వీకరించడం విదితమే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రదేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనంరామనారాయణరెడ్డి నివాసంలో ఆయన చేతుల మీదుగా టిడిపి శాశ్వత సభ్యత్వం స్వీకరించిన బూదళ్ళ వీరరాఘవరెడ్డి,కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా జరుగుతున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర దేవాదాయ ధర్మాధాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి,తాళ్లూరు గిరినాయుడు సమక్షంలో టిడిపి శాశ్వత సభ్యత్వం స్వీకరించారు.

## గ్రీవెన్స్ డేలో బాధితుల ఫిర్యాదులు



**నెల్లూరు క్రైమ్ జనవరి 20 ప్రభాతవార్త :** జిల్లా యస్. పి. జి.కృష్ణ కాంత్ ఐపియస్ ఆదేశాల మేరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంను స్థానిక ఉమేష్ చంద్ర సమావేశ మందిరంలో పోలీసు ఉన్నతాధికారులు నిర్వహించారు. ఈ ఖిప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలనే ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 97 ఫిర్యాదులు వచ్చాయి. సైదాపురం పరిధికి చెందిన మహిళను కలువాయి మండలానికి చెందిన సికిందర్ అనే వ్యక్తి ప్రేమ పేరుతో పరిచయం చేసుకొని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి 7 సంవత్సరాల నుండి సహజీవనం చేసి, ఇప్పుడు గర్భవతి అయినట్లు, పెళ్ళికి నిరాకరిస్తున్నట్లు ఫిర్యాదు చేయగా, వెంటనే విచారించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాలాజీ నగర్ పరిధికి చెందిన మహిళ ఇంట్లో దొంగతనం జరిగినట్లు, చోరీ సొత్తు రికవరీ చేసి అప్పగించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్. సౌజన్య , డిటిసి డిఎస్పి గిరిధర్, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ 2025 క్యాలెండర్ ఆవిష్కరణ

- దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి



**నెల్లూరు, జనవరి 20, ప్రభాత వార్త, కలెక్టరేట్ :** నెల్లూరు కలెక్టర్ కార్యాలయం ముందు దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి ఆధ్వర్యంలో అంబేద్కర్ క్యాలెండర్ 2025ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అభినందించారు. వివిధ కార్యక్రమాలలో అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఆంబేద్కర్ భావాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్ళాలని కోరారు. ఈసందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ అంబేద్కర్ క్యాలెండర్ జిల్లా వ్యాప్తంగా ఆవిష్కరించడం జరిగిందని ప్రతి ఒక్క ఇంట్లో అంబేద్కర్ క్యాలెండర్ ఉండాలని ఉద్దేశంతో ఆర్థిక కష్టాలను ఓర్చి రూపొందించామని తెలిపారు. హైదరాబాద్‌వారి ద్వారా చక్కగా ప్రింటింగ్ చేసి ఇచ్చారని ప్రతి ఒక్కరి ఇంట్లో ఉండాలని తెలిపారు. ఉద్యోగస్థులు సహకరించక పోయినప్పటికి ప్రజలే చందాలు వేసుకొనిక్యాలెండర్ రూపొందించుకొని అందరికి పంపిణీ చేసినట్లు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కోవూరు బాబు, జె శ్రీనివాసులు, కె కొండయ్య, సాల్మాన్ రాజు, సాదు ప్రసాద్ పాల్గొన్నారు.

## ఇద్దరు సర్పంచ్‌ల చెక్ పవర్ రద్దు



**నెల్లూరు, జనవరి 20, ప్రభాత వార్త - కలెక్టరేట్ :** కొడవలూరు మండలంలోని రేగడిచెలిక, పెమ్మారెడ్డి పాలెం గ్రామ పంచాయతీల సర్పంచుల చెక్ పవర్ రద్దు చేస్తూ జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా రూ. 10,08,104 లక్షల రూపాయలు నిధులు డ్రా చేయడం సిఎఫ్ఎంఎస్ నిబంధనలకు విరుద్ధంగా థర్డ్ పార్టీకి చెల్లించడం సర్పంచ్ భార్య అకౌంటుకు నగదు బదిలీ చేయడం తదితర అభియోగాలపై రేగడిచెలిక సర్పంచ్ నల్లవుల శ్రీనివాసులు చెక్ పవర్ రద్దు చేశారు.. ఇక రూ. 1,13,400 రూపాయలు సాధారణ నిధులు, రూ. 67,793 రూపాయలు 14వ ఆర్థిక సంఘం నిధులు, రూ. 3,22,793 రూపాయలు 15 ఆర్థిక సంఘాలు డ్రా చేయడంతో పాటు సిఎఫ్ఎంఎస్ నిబంధనలకు విరుద్ధంగా థర్డ్ పార్టీకి చెల్లింపులు చేశారన్న అభియోగంపై పెమ్మారెడ్డిపాలెం సర్పంచ్ వి.నవీన్ చెక్ పవర్ రద్దు చేశారు.

## వరి పొలాలని పరిశీలించిన అధికారులు



**బిట్రగుంట జనవరి 20 ప్రభాతవార్త:** బోగోలు మండలం బిట్రగుంట గ్రామంలో సోమవారం వరి పొలాలను జిల్లా ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ శివ నారాయణ, ఇఫ్కో జిల్లా మేనేజర్ లక్ష్మీనారాయణ, కావలి వ్యసాయశాఖ ఏడి నాగరాజు, మండల వ్యవసాయ శాఖ అధికారిని విజయలక్ష్మీ పరిశీలించారు. ఈ సందర్భంగా వరి పంటతెగులు కు పలు సూచనలు చేశారు.

## మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో ట్రాక్మెన్ యుద్ధబేరి




**బిట్రగుంట జనవరి 20 ప్రభాతవార్త:** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంట లో రైల్వే ట్రాక్మెన్ యుద్ధభేరి కార్యక్రమం సోమవారం జరిగింది.ట్రాక్మెన్ సమస్యలపై పై కార్యక్రమంలో భాగంగా పిడబ్ల్యూ కార్యాలయం ఎదుట కార్మికులు ప్లేకార్డులు పట్టుకొని సమస్య లపైన నినాదాలు చేశారు.ఈ కార్యక్రమం లో బిట్రగుంట బ్రాంచ్ చైర్మన్ మద్దిబోయిన వెంకట శేఖర్,కార్యదర్శి దిబీ వెంకటేశ్వర్లు .. కమిటీ సభ్యులు మధు . నరసయ్య . మైఖేల్. శైలేష్ . రఘు. మహేంద్ర శ్రీహరి పాల్గొన్నారు. ప్రధానంగా వీరు రైల్వే ట్రాక్ లపైన నైట్ పెట్రోల్ ఇద్దరిని నియమించాలని, కి మెన్ పని భారం తగ్గించాలని, మహిళా ట్రాక్మెన్ ను వేరే డిపార్ట్మెంట్ కి పంపించాలని, నైట్ పెట్రోల్ మెన్ బీట్ 10 కిలోమీటర్లు లోపలే ఉండాలని, లాటరల్ ఇండక్షన్ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలనివారు డిమాండ్ చేస్తున్నారు.

## 4వ డివిజన్ నాయకులతో చంద్రశేఖర్ రెడ్డి భేటీ



**నెల్లూరు రూరల్, జనవరి 20, ప్రభాతవార్త :** నెల్లూరులో నగర ఇంచార్జ్ బాధ్యతలు చేపట్టాక ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వైఎస్ఆర్సిపి డివిజన్ నాయకులతో కలిసి దిశ నిర్దేశం చేస్తున్నారు. ఇందులో భాగంగా నాలుగోవ డివిజన్ వైఎస్ఆర్సిపి నాయకులు రాజ్ కుమార్ ఆరవ రాజా కార్యకర్తలతో ఆయన భేటీ అయ్యారు. అనంతరం వైసిపి సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలతో కలిసి నగరంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వైసిపి నాయకులు పై కార్యకర్తలపై దాడులు పెరుగుతున్న నేపథ్యంలో డివిజన్ నాయకులతో అన్ని విధాల వైసీపీ నాయకులు బలంగా ఉండాలని పార్టీ అందరికీ అండగా నిలుస్తుందని నాయకులకు కార్యకర్తలకు భరోసానిచ్చారు.

## గౌరినిత్యానంద రథయాత్రను విజయవంతం చేయండి

- ఇస్కాన్ అధ్యక్షులు సుఖ దేవా స్వామి

**ముత్తుకూరు, జనవరి 20, ప్రభాతవార్త :** ఫిబ్రవరి ఒకటో తేదీ నెల్లూరు



నగరంలో జరిగే 12వ గౌరినిత్యానంద రథయాత్రను విజయవంతం చేయాలని ఇస్కాన్ అధ్యక్షులు సుఖ దేవా స్వామి అన్నారు. సోమవారం నెల్లూరు ఇస్కాన్ మందిరంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నెల్లూరు జిల్లాలో గూడూరు కావలి సూళ్లూరుపేట నాయుడుపేట ప్రాంతాల్లో రథయాత్రను జరుపుతున్నామని నెల్లూరులో ఈ 12 రథయాత్రకు ఇతర ప్రాంతాల నుంచి స్వామీజీలు రావడం జరుగుతుందన్నారు. పాదయాత్ర సంబంధించి బ్యానర్ను కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ రథయాత్ర అలంకార్ సెంటర్ నుంచి సర్వోదయ కాలేజీ వరకు జరుగుతుందని అక్కడ గౌరవనీత్రాయులకు అలంకరణ చేసి మహా హారతి స్వామివారికి నైవేద్యం వచ్చిన భక్తులకు అన్నదా ప్రసాదాలు పంపించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రథయాత్ర కమిటీ సభ్యులు డివిఎస్ గిరి వివి కృష్ణారెడ్డి రాజశేఖర్ కొట్టే రామ్మూర్తి, సులూరుపేట కమిటీ సభ్యులు, డివిఆర్ ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## ఈవోపీఆర్డిని సస్పెండ్ చేయాలి వీర చలపతిరావు



**కొడవలూరు (విడవలూరు), జనవరి 20, ప్రభాతవార్త :** మహిళా సర్పంచ్ పై అసభ్యకరంగా మాట్లాడడం సరైన విధానం కాదని మాజీ డి సి ఎం ఎస్ చైర్మన్ వీర చలపతిరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసభ్యకర మాట్లాడడం కొత్త వంగల్లు సర్పంచ్ తమ బాధనువెల్లబుచుకున్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పనిచేస్తున్న ఈఓపిఆర్డిని సస్పెండ్ చేయాలని ఈ సమస్యపై జిల్లా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామ సమస్యపై కోరగా పంచాయతీ కార్యదర్శి నాకు ఎల్లవేళలు సెలవులు ఉంటాయి మీకు చెప్పాల్సిన అవసరం లేదని చెప్పడం విడ్డూరం అలాగే ఈ వోపీఆర్డి పనిచేసిన మండలాల్లో సస్పెండ్ అయిన సంఘటనలు ఉన్నవి వీటిని గమనించి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సింధు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారి ఆస్తులు కాపాడండి వీర చలపతిరావు



**కొడవలూరు(విడవలూరు), జనవరి 20, ప్రభాతవార్త :** శ్రీ లక్ష్మి ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ ఆస్తులను స్థానిక ఎమ్మెల్యే కాపాడాలని మాజీ డిసిఎంఎస్ చైర్మన్ వీర చలపతిరావు పేర్కొన్నారు. స్థానిక రాజుపాలెం గ్రామంలో విలేకరి సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ దేవస్థానం ఆస్తులను కొంతమంది బకాసురులు దుర్వినియోగం చేస్తున్నారని ఎమ్మెల్యే చర్యలు తీసుకొని దేవుని ఆస్తులకు భద్రత కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, వైయస్సార్‌సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిభిరం



**ముత్తుకూరు, జనవరి 20, ప్రభాతవార్త :** మండలంలోని బ్రహ్మదేవం పంచాయితీలో ఉచిత వైద్య శిభిరం తిరుపతి పార్లమెంట్ టిడిపి పార్లమె ంట్ అధ్యక్షులు కొత్తపల్లి రమేష్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఈ శిబిరములలో ఉచిత పశువైద్య చికిత్సలు, గర్భకోశ వ్యాధులకు చికిత్స, గొర్రెలు మరియు మేకలలో మసూచిక వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ మందుల పంపిణీ, పశువ్యాధి నిర్ధారణ పరీక్షలు మరియు శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తామని చెప్పారు. అందువల్ల పశు రైతాంగము అందరూ షెడ్యూలు ప్రకారము మీ గ్రామంలో పశువైద్య సిబ్బంది నిర్వహించి ఉచిత పశువైద్య శిబిరములను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్య అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మారణాయుధాలతో దాడిచేస్తే అడ్డుకోవడం తప్పా..!

**అధికారం కోల్పోయినా వైసిపి నేతల ఆగడాలు తగ్గడంలేదు..!!**

**కోళ్లదిన్నె గ్రామంలో పోలీసుపికెట్ ఏర్పాటుచేయాలి**

**బాధితులు, టిడిపి శ్రేణుల ధ్వజం**

**కావలి, జనవరి20 ప్రభాతవార్త :** నిత్యం రోగులతో కిటకిటలాడే కావలి ఏరియా ప్రభుత్వ వైద్యశాలలోకి మారణాయుధాలతోవచ్చి భయకం పితులను చేస్తూ తమపై దాడిచే యబోతే ఆత్మరక్షణకోసం అడ్డుకో వడం తప్పా. అంటూ బోగోలు మండలం ఏనుగులబావి పంచాయితీ కోళ్లదిన్నెగ్రామం బాధితులు ప్రశ్నిం చారు. సోమవారం కావలి టిడిపి కార్యాలయంలో బాధితులు, టిడిపి నేతలు మీడియాసమావేశాన్ని నిర్వహి ంచారు. ఈ సందర్భంగా బాధితులు, టిడిపినేతలు మాట్లాడారు. కోళ్లదిన్నె గ్రామంలో వైసిపి నాయకులు టిడిపి ప్లెక్సీకి అడ్డుగా వైసిపి ప్లెక్సీ ఏర్పాటు చేయదలచారన్నారు. దానిని వారించే ందుకు ప్రయత్నించగా గ్రామంలో మాపై దాడికి పాల్పడ్డారని తెలిపారు. గాయపడిన మేము చికిత్స పొందడ ంకోసం కావలి ఏరియావైద్యశాలకు రావడం జరిగిందన్నారు. కత్తులు, కొడవళ్లతో మాపైకి దాడికి రావడం జరిగిందన్నారు. మా ప్రాణాలకు రక్షించుకోవడానికి వారిని అడ్డుకునే క్రమంలో ఘర్షణ జరిగిందని తెలిపా రు. పెద్దఎత్తున రోగులు ఉండే ప్రభుత్వ ఆసుపత్రిలోకి మారణా యుధాలతో ప్రవేశించి మాపైనే దాడి కి పాల్పడడం దుర్మార్గమన్నారు. అధి కారం కోల్పోయినా వైసిపినేతల దౌర్జ న్యాలు తగ్గడంలేదన్నారు. ఇంకా తమ హవా చూపడానికి వైసిపినేతలు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. గతంలోనూ మా గ్రామంలోని టిడిపి నాయకులపై దాడులు చేయడం జరిగిందన్నారు. తిరిగి మాపైనే కేసులు నమోదుచేశారన్నారు. 2019 -24 మద్యకాలంలో ప్రశ్నించినా, ప్లెక్సీ కట్టినా, చిన్న కార్యక్రమం చేప ట్టినా కేసులు నమోదుచేసి వేధిం చారని వాపోయారు.

**-వైసిపి నేతలది దాడుల సంస్కృతి...**

వైసిపి నేతలది దాడుల సంస్కృతి అని బాధితులు, టిడిపినేతలు దుయ్యబట్టారు. టిడిపినేతలపై వైసిపి నేతలు దాడిచేసి నెపాన్ని టిడిపి వారిపై నెట్టడానికి ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. కోళ్లదిన్నె గ్రామం లో పోలీసుపికెట్ ఏర్పాటుచేసి వైసిపి నేతల దౌర్జన్యాలనుండి రక్షణ కల్పిం చాలన్నారు. కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత మాజీమంత్రి కాకా ణి గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలకు లేదన్నారు. అభి వృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్రం ముందుకు నడుస్తుందన్నారు. కావలి శాశనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పెద్దఎత్తున నిధులు తీసుకువచ్చి కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంవైపు పరుగులు తీయిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజ్ఞత కలిగిన నాయకుడన్నారు. శాంతి భద్ర తల విషయంలో రాజీపడరని తెలిపా రు. అంతేకాకుండా కావలి శాశనస భ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి కూడా ఎలాంటి రాగద్వేషాలు లేకుండా నియోజకవర్గాన్ని అభి వృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. ప్రశా ంతతగా ఉండే కావలి నియోజక వర్గంలో చిచ్చురేపవద్దని తీవ్రస్థా యిలో హెచ్చరికలు చేశారు. మీ అరా చకాలను సాగనివ్వమని, అడ్డుకు ంటామని హెచ్చరించారు. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమా ర్‌రె డ్డిలు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖం డించారు. వైసిపి పాతకేసులన్నీ బయటకు తీయిస్తామని హెచ్చరికలు చేశారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతమైతే మా ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి దెబ్బేంటో చూస్తారని సవాలు విసిరారు. ఈ సమావేశంలో కోళ్లదిన్నె గ్రామ బాధి తులు, టిడిపి కావలిపట్టణ అద్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, కావలి నియోజకవర్గ లీగల్‌సెల్ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, దావు లూరి దేవకుమార్, బోగోలు మండల టిడిపి అద్యక్షులు మాలేపాటి నాగేశ్వ రరావు, బోగోలు మండల ప్రధానకా ర్యదర్శి సుధీర్, కోడూరు వెంకటేశ్వ రరెడ్డి, వెంకారెడ్డి, రావి విజయ్, పైడి శ్రీహర్ష,ప్రసన్న, తిరివీధి ప్రసాద్ ,వల్లూరి వెంకటకి రణ్‌కు మార్, బాధిత కుటుంబసభ్యులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, కోళ్లదిన్నె గ్రామస్తులు పాల్గొన్నారు.

